సంపుటి :02 సంచిక :111 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

గురువారం 19, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 27

గరిష్ఠం : 33

## మరోసారి సిట్



- విచారణకు ప్రభాకర్ రావు
- 600 ఆడియో కాల్ రికార్డ్స్‌పై ప్రశ్నలు

02



## కాబోయే దేశ ప్రధాని రాహుల్‌గాంధీ

02

# ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి గెలువాలె

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాట్ కామెంట్స్**

**సొంత పార్టీ నేతలపై పరోక్ష విమర్శలు**

- టీడీపీని భ్రష్టు పట్టించాడని, కేసీఆర్, కేటీఆర్ ను తప్పుదారి పట్టించాడని శ్రీహరిని ఉద్దేశించి వ్యాఖ్యలు
- పరకాలలో ఓ దరిద్రమైన నాయకుడు తయారైండని రేవూరిని ఉద్దేశించి కామెంట్
- కార్యకర్తల కోసం పది రోజుల్లో సుస్మిత పటేల్ వస్తదని వెల్లడి
- సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదు అన్న మురళి
- నీకెందుకు గన్ మెన్లు అని ప్రదీప్ రావును ఉద్దేశించి కొండా ప్రశ్న
- పోలీసుల్లో కోవర్టులు ఉన్నారన్న మురళి

కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వార్ నడుస్తుంది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ లో మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ప్రధానంగా ఆయన సొంత పార్టీ నేతలను టార్గెట్ చేయటం పొలిటికల్ సర్కిల్ లో ఆసక్తికర చర్చ జరుగుతుంది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యపై కొండా మురళి పరోక్షంగా విమర్శలు చేశారు. కొందరు కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆమె మంత్రి పదవి ఎక్కడికి పోదని, ఆమె మంత్రి పదవిలోనే ఉంటారని కొండా మురళి అన్నారు. వరంగల్ లోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పీచ్ ఇచ్చారు.

-అక్షరదర్బార్, వరంగల్

02






04

## విద్యాసంస్థలా వ్యాపార కేంద్రాలా?

- ప్రైవేటు స్కూళ్లలో యాజమాన్యాల ఫీ'జులుం'
- ఉమ్మడి వరంగల్‌లో మితిమీరుతున్న ఆగడాలు
- అధిక ధరకు యూనిఫాం, బెల్టు, షూ విక్రయాలు
- ఐఐటీ, జేఈఈ, నీట్ శిక్షణకు ఫీజులు అదనం
- బెంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యాసంవత్సరం మొదలైంది. విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో దడ షురూ అయింది. సాధారణ ఖర్చులతో పాటు జూన్ నెల వస్తే స్కూలు ఫీజులు, ఇతర సామగ్రి కొనుగోలు బాదర బందీ మొదలవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే పిల్లలకు సరైన విద్య అందుతుందో లేదో అని భావించిన తల్లిదండ్రులు తలతాకట్టు పెట్టునా ప్రైవేటు పాఠశాలల్లో చదివించేందుకు సిద్ధమవుతున్నారు. మిత్తీ వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నారు. బంధు మిత్రుల వద్ద చేబదుళ్లు తీసుకుంటున్నారు. ఈ బలహీనతను గమనించిన విద్యాసంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రుల రక్తమాంసాలు పిండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అష్టకష్టాలు పడి తల్లిదండ్రులు ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఫీజు చెల్లించిన తర్వాత బెల్టు, టై, డైరీ, యూనిఫాం, వర్క్ బుక్స్ పేరుతో వేలకు వేలు డబ్బు గుంజుతున్నారు. అంతేనా.. ఇక డిజిటల్ క్లాసులు, స్మార్ట్ టీవీలు, ఐఐటీ ఫౌండేషన్, జేఈఈ, నీట్ శిక్షణ పేరుతో తల్లిదండ్రులను ఆకర్షించి అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారు.

-అక్షరదర్బార్, హనుమకొండ/మరిపెడ

## గణేశ్ మృతదేహం కోసం నిరీక్షణ



- రంపచోడవరంలో కుటుంబ సభ్యులు
- ఇప్పటివరకు మృతదేహాన్ని చూపించలేదని ఆవేదన
- మీడియాకు ఫొటోలు విడుదల చేయకపోవడంపై అభ్యంతరం
- పోస్టుమార్టం అయ్యాక అప్పగిస్తామంటున్న పోలీసులు

04

## సీసీఐ కొనుగోళ్ల తో రైతులకు మేలు

- అదే విధానం కొనసాగించాలి
- నీతి ఆయోగ్ సమావేశంలో రవీందర్‌రెడ్డి

05





## వృత్తి నైపుణ్యం సాధించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

04

# బ్రెస్ట్ క్యాన్సర్ సర్జరీ విజయవంతం

అక్షర దర్బార్, భూపాలపల్లిక్రైమ్: భూపాల పల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో డాక్టర్ సూపరిండెంట్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్ సర్జన్ ని విజయవంతంగా పూర్తి చేశారు ఈ సందర్భంగా భూపాల పల్లి ప్రభుత్వ ఆస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ కాటారం గ్రామానికి పి లక్ష్మి అనే మహిళ బ్రెస్ట్ క్యాన్సర్ తో ఇబ్బంది పడగా గురువారం అనస్తిషా హెచ్ ఓ డి డాక్టర్ నవీన్ కుమార్ జనరల్ సర్జన్ల బృందం డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ కీర్తి స్వరూప్, డాక్టర్ దివ్య లు బ్రెస్ట్ క్యాన్సర్ సర్జరీ భూపాలపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి బృందం విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటి టెక్నికల్ అసిస్టెంట్లు బిక్షపతి గౌడ్, ముస్తాఫ్అలీ, నర్సింగ్ ఆఫీసర్స్ సునీత రాధిక, ప్రీతి, ప్రణయ, సుప్రియ,వినోద, ప్రణీత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీ



అక్షరదర్బార్, వరంగల్: రానున్న కాలంలో దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రిగా సేవలు అందిస్తారని వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. గురువారం 14వ డివిజన్ ఎనుమాముల ముసలమ్మ కుంట 1 లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ దేశానికి విశ్వసనీయత కలిగిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజా నాయకులు రాహుల్‌గాంధీ నాయకత్వంలో పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశెట్టి కమలాకర్, అడుప మహేష్. కరాటే ప్రభాకర్. రా«ధాకృష్ణ, శంకర్, బండ్ల సురేందర్ పాల్గొన్నారు.



# ఇజ్జత్ ఉంటే..
# రాజీనామా చేసి గెలువాలె

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాట్ కామెంట్స్
- సొంత పార్టీ నేతలపై పరోక్ష విమర్శలు
- టీడీపీని భ్రష్టు పట్టించాడని, కేసీఆర్, కేటీఆర్ ను తప్పుదారి పట్టించాడని శ్రీహరిని ఉద్దేశించి వ్యాఖ్యలు
- పరకాలలో ఓ దరిద్రమైన నాయకుడు తయారైండని రేవూరిని ఉద్దేశించి కామెంట్
- కార్యకర్తల కోసం పది రోజుల్లో సుస్మిత పటేల్ వస్తదని వెల్లడి
- సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదు అన్న మురళి
- నీకెందుకు గన్ మెన్లు అని ప్రదీప్ రావును ఉద్దేశించి కొండా ప్రశ్న
- పోలీసుల్లో కోవర్టులు ఉన్నారన్న మురళి



**అక్షరదర్బార్, వరంగల్ :**

కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ వార్ నడుస్తుంది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ లో మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ప్రధానంగా ఆయన సొంత పార్టీ నేతలను టార్గెట్ చేయటం పొలిటికల్ సర్కిల్ లో ఆసక్తికర చర్చ జరుగుతుంది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యపై కొండా మురళి పరోక్షంగా విమర్శలు చేశారు. కొందరు కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆమె మంత్రి పదవి ఎక్కడికి పోదని, ఆమె మంత్రి పదవిలోనే ఉంటారని కొండా మురళి అన్నారు. వరంగల్ లోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పీచ్ ఇచ్చారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత అప్పట్లో ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ, ఎమ్మెల్సీగా నేను రాజీనామా చేసి వైఎస్సార్ పార్టీని అనుసరించాం. అదీ కృతజ్ఞత. నిబద్ధత. మరి బయట పార్టీ నుంచి వచ్చిన కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీలో ఉండి 15 ఏళ్ల పాటు దాన్ని భ్రష్టు పట్టించారు. చంద్రబాబును ఓడించారు. మంత్రి పదవిని అనుభవించారు. ఎవరైనా మూతికి మీసాలు, గడ్డం గీసుకుంటారు, కానీ కనుబొమ్మలను గీసుకునే లీడర్ ను చూశారా. చూడలే మనం. ఇక ఆయన పాపం కేసీఆర్, కేటీఆర్ ను తప్పుదోవ పట్టించాడు. అది నాశనమైపోయింది. మళ్లీ మన కాంగ్రెస్ పార్టీకి వచ్చిండు. ఆయన ఎన్ కౌంటర్ల స్పెషలిస్ట్. కొండా మురళీ లెక్క మీకు ఇజ్జతి ఉంటే, మానవత్వం ఉంటే మీరు బయట పార్టీ నుంచి వచ్చినోళ్ళు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి అని కొండా మురళి పరోక్షంగా స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేశారు.

**- ఓ దరిద్రమైన నాయకుడు**

కొండా మురళి పిరికోడు కాదు. భయాన్ని భయపెట్టిస్తాడు. చావు నా దగ్గరకు రాదు. దానికి కూడా భయమే. నా దగ్గరకు ధైర్యంగా వచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలే. పరకాలలో దరిద్రమైన నాయకుడు తయారయ్యిండు. ఓ 75 ఏళ్ల ముసలోడు. నా దగ్గరకు వచ్చిండు. రెండు కాళ్లు అందుకున్నాడు. ఈ ఒక్కసారి నన్ను గెలిపించు, వచ్చేసారి నీకే వదిలిపెడతానని చెప్పిండు. మరి మీ కొండా సుస్మిత పటేల్ ఈ పది రోజుల్లో వస్తది. వచ్చింది ఇక్కడే ఉంది. నెలలో వారం రోజులు కార్యకర్తల వెంటే ఉంటదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పరోక్షంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు.

**- నీకెందుకు గన్ మెన్లు**

కొండా మురళి ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయన సోదరుడైన బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావుపై విమర్శలు చేశారు. అమెరికా నుంచి వచ్చిన పాపపైన దయాకర్ రావు ఓడిపోయాడు. కొండా మురళికి ఎస్కార్ట్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని అంటున్నాడు ప్రదీప్ రావు. మరి నీకెందుకు టు ప్లేస్ టు గన్ మెన్లు అని ప్రదీప్ రావు ను ఉద్దేశించి మురళి అన్నారు.

**- పోలీసుల్లో కోవర్టులు**

పోలీసుల్లో కోవర్టులు ఉన్నారని కొండా మురళి అన్నారు. సీపీ తన కింద పని చేసే వారికి మెమోలు ఇస్తే ఆ కాపీ ఎలా బయటపడుతుందని అన్నారు. వరంగల్ పోలీస్ డిపార్ట్ మెంట్ లో కోవర్టులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, కోవర్ట్ గా ఉన్న వారిని పక్కన పెట్టాలని కొండా మురళి పేర్కొన్నారు. ఇలా కొండా మురళి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# తాగి వాహనం నడుపొద్దు

**రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ చెల్పూరి శ్రీనివాస్**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: వాహనదారుల్లో ఓపిక, సహనం లేకపోవడం ద్వారా చాలా మంది సిగ్నల్ జంపింగ్లు, రాంగ్ రూట్ డ్రైవింగ్ లు చేయడమే కాకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడంచ మద్యం తాగి వాహనం నడపడం ద్వారా తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ చెల్పూరి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు రామగుండం ట్రాఫిక్ సీఐ బోనాల రాజేశ్వర్ రావు, సిబ్బంది సహకారంతో బుధవారం పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, చలనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సీఐ బోనాల రాజేశ్వర్ రావు, పెద్దపల్లి సీఐ అనిల్, మంచిర్యాల సీఐ సత్యనారాయణ, రామగుండం ట్రాఫిక్ ఎస్ఐలు జి.హరిశేఖర్, ఎన్.రామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన 51 మందికి సంబంధించిన రూ.23 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ నాయకులు కామెడీ రత్నాకర్ రెడ్డి గూట్ల తిరుపతి లక్ష్మణ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ పరామర్శ

అక్షర దర్బార్, శాయంపేట :మండలంలోని మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ సోదరుడు అరికిళ్ల ప్రవీణ్(ఆర్మీ జవాన్) బుధవారం మరణించగా మాజీ జడ్పీటీసీ వంగాల నారాయణరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ప్రవీణ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్,మాజీ యంపిటిసి గడిపే విజయ్ ,గాజె రాజేందర్,రంగు మహేందర్,కోమ్ముల సంతోష్ .బగ్గీ రమేష్ సుమన్,తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

**- 600 ఆడియో కాల్ రికార్డ్స్ పై ప్రశ్నలు**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్రావు గురువారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. కేసులో ఇప్పటికే ఆయన ఈ నెల 9, 11, 14వ తేదీల్లో విచారణకు వచ్చారు. నాలుగోసారి ఇటీవల తమ ఫోన్లు ట్యాప్ అయ్యాయని వందలాది సంఖ్యలో బాధితులు వచ్చి పోలీస్ స్టేషన్లో వాంగ్మూలం ఇచ్చారు. మరోవైపు సిట్ అధికారులు కూడా 600 మంది ఫోన్కాల్ ఆడియో రికార్డులు సిద్ధం చేసింది. సిట్ ఆ ఆడియో క్లిప్పింగ్స్ ఆధారంగా ప్రభాకర్రావును ప్రశ్నించనున్నట్లు తెలిసింది. ఫోన్ట్యాపింగ్తో బాధితులు ఇబ్బందులు పడిన తీరుపై సిట్ ప్రశ్నిస్తున్నదని, ఇవేకాక రాష్ట్రంలో ఎంతమంది ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, రాజకీయ పార్టీలనేతల ఫోన్లు ట్యాప్చేశారనే అంశాలపై ప్రశ్నిస్తారని సమాచారం.

# కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి**

అక్షర దర్బార్, చిట్యాల : కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లా ల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండలం జూకల్ గ్రామంలో చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏడునూతల నిశీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. పీఎం మోడీ 11 ఏళ్ల పాలనలో దేశాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ జన్నే మొగిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పీఎం నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకటరాజ వీరు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య bjym జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలి ఫ్ గుండ సురేష్ మండల నాయకులు వివిధ మోర్చల అధ్యక్షులు ఉపాధ్యక్షులు శక్తి కేంద్రా ఇన్చార్జి లు భూత అధ్యక్షులు సుదగాని శ్రీనివాస్ గొప్పగాని సామి శ్రీ పెల్లి అనిల్ చిన్న వేనీ సంపత్ కుసుంబ సుందర్ అనుప మహేష్ కింసారపు ప్రభాకర్ అశోక్ చారి సారంగపాణి మార్తా అశోక్ గొపగాని రాజు మాదారపు రాజు తొట్ల మహేష్ తీగల వంశీ శివ నీలి సుధాకర్ రెడ్డి వెంకటేశ్వర్లు వీరస్వామి మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.







మొగుళ్లపల్లిలో..



నర్సంపేటలో..



రేగొండలో..

# ఘనంగా రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు

- **యూత్ కాంగ్రెస్ రక్తదాన శిబిరం**
- **కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన శ్రేణులు**

అక్షర దర్బార్, నర్సంపేట : రాహుల్ గాంధీ బర్త్ డేను పురస్కరించుకుని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేష్ ఆదేశాల మేరకు వరంగల్ ఎంజీఎంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నర్సంపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోంత రంజిత్, నాయకులు ఇజ్జగిరి దిలీప్, చెన్నబోయిన సాయి శ్రావణ్ కుమార్, కోలుగురి కర్ణాకర్, జెట్టి ప్రశాంత్, జెట్టి రాజేంద్రప్రసాద్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**మొగుళ్లపల్లిలో..**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కల్ల పల్లి రాజు మొగుళ్ళ పల్లి టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్ మంగళంపల్లి శ్రీనివాస్ బండారి భద్రయ్య దండ వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

**పరకాలలో..**

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరకాల వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, పోరండ్ల సంతోష్, మేరుగు శ్రీశైలం, బండి సదానందం, చందుపట్ల రాఘువరెడ్డి, నల్లెల్ల అనిల్ , మార్క రఘుపతి గౌడ్, పసుల రమేష్, దుబాసి వెంకటస్వామి, జాఫర్ రిజ్వి , ఒంటేరు శ్రవణ్ కుమార్, పోరండ్ల వేణు, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

అక్షర దర్బార్, రేగొండ : మండల కేంద్రంలో రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి, సీనియర్ నాయకులు కోలేపాక సాంబయ్య, బండారి దేవేందర్, గండి తిరుపతి గౌడ్, పట్టం శంకర్, యూత్ నాయకులు ఏనుగు సందీప్ రెడ్డి, సామల సురేందర్, ప్రవీణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



శాయంపేటలో..

**శాయంపేటలో..**

అక్షర దర్బార్, శాయంపేట : భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాసని చంద్రప్రకాష్, మారపల్లి రవీందర్, చిందం రవి, వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, వెంకటరాజి రెడ్డి, చింతల రవిపాల్, మామిడిపల్లి సాంబయ్య, గజ్జి ఐలయ్య వరదరాజు మార్కండేయ, మారపల్లి రాజేందర్, వల్పదాసు రాము చిరంజీవి, రవి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కోసం పోటీలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కోసం గురువారం క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో లింగాల కుమారస్వామి తెలిపారు. మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా పలు గ్రామాలకు చెందిన 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనగా వివిధ పోటీలు నిర్వహించి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మండల స్థాయిలో పోటీలు నిర్వహించమన్నారు. మండల స్థాయిలో అత్యంత ప్రతిభ చూపిన పదిమంది విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సందీప్, సంతోష్. సుదర్శన్, అజయ్, శ్రావణి, ఉపాధ్యాయులు అంకుష్, మహేష్, ఎమ్మార్సీ సిబ్బంది వేణు, వసంత, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నడికూడ ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీ సీఈవో తనిఖీ

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జెడ్పీ సీఈఓ విద్యుల్లత గురువారం నడికూడ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈజీఎస్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పనితీరును పరిశీలించి పని పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హై స్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు తెలిపారు. నడికూడ గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో నడికూడా ఎంపీడీఓ విమల, ఎంపీ ఓ రవి, ఎంఈఓ హనుమంతు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ టాపర్లకు నగదు పారితోషకం

**అందజేసిన ఎంపీడీవో ఆంజనేయులు**

అక్షర దర్బార్, పరకాల : గత సంవత్సరం పదవ తరగతిలో పరకాల మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషకం అందచేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.2024-25 విద్యా సంవత్సరంలో ఎం.వర్షిత (557), వి.విజ్ఞేష్ (530), సిహెచ్. అజయ్ (455), జి రవితేజ (453), వెల్లంపల్లి నుండి చిన్నారి (370) మార్కులు సాధించిన విద్యార్థులకు పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆయన తల్లితండ్రులు పెద్ది బాలమణి చంద్రమౌళి జ్ఞాపకార్థం నగదు పారితోషకం అందచేసి టవల్ తో సన్మానించారు. కార్యక్రమంలో పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎస్ రమాదేవి, మండల నోడల్ అధికారి నామిని సాంబయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మధు, సిహెచ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడీతో అధిక దిగుబడులు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్ చిట్యాల : రైతులు ఒకే పంట విధానాన్ని మానుకొని పంటల మార్పిడీ పద్ధతిని అవలంబిస్తే అత్యధిక దిగుబడులను సాధించడానికి పూర్తి అవకాశం ఉందని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు సబ్సిడీపై మంజూరైన డ్రిప్పు స్పిన్క్లర్ పరికరాలను సత్యనారాయణ రావు లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే వ్యవసాయంలో విప్లవమైన మార్పులు తెస్తూ సబ్సిడీలపై వ్యవసాయానికి అవసరమున్న పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రుణమాఫీలో భాగంగా రూ.410 కోట్లు పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ సిగ్నెంట్ ఏరియా మేనేజర్ రాజు జైన్ కంపెనీ ప్రతినిధి శ్యాంసుందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముగిరాల మధువంశీకృష్ణ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి శ్రీనివాస్ లక్ష్మణ్ చిలుకల రాయకుమురు అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యాసంస్థలా.. వ్యాపార కేంద్రాలా?

- ప్రైవేటు స్కూళ్లలో యాజమాన్యాల ఫీ 'జులుం'
- ఉమ్మడి వరంగల్‌లో మితిమీరుతున్న ఆగడాలు
- అధిక ధరకు యూనిఫాం విక్రయాలు
- ఐఐటీ, జేఈఈ, నీట్ శిక్షణకు ఫీజులు అదనం
- బెంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు



అక్షరదర్బార్, హనుమకొండ/మరిపెడ: విద్యాసంవత్సరం మొదలైంది. విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో దడ షురూ అయింది. సాధారణ ఖర్చులతో పాటు జూన్ నెల వస్తే స్కూలు ఫీజులు, ఇతర సామగ్రి కొనుగోలు బాదర బందీ మొదలవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే పిల్లలకు సరైన విద్య అందుతుందో లేదో అని భావించిన తల్లిదండ్రులు తలతాకట్టు పెట్టునా ప్రైవేటు పాఠశాలల్లో చదివించేందుకు సిద్ధమవుతున్నారు. మిత్తీ వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నారు. బంధు మిత్రుల వద్ద చేబదుళ్లు తీసుకుంటున్నారు. ఈ బలహీనతను గమనించిన విద్యాసంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రుల రక్త మాంసాలు పిండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అష్టకష్టాలు పడి తల్లిదండ్రులు ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఫీజు చెల్లించిన తర్వాత బెల్టు, టై, డైరీ, యూనిఫాం, వర్క్‌బుక్స్ పేరుతో వేలకు వేలు డబ్బు గుంజుతున్నారు. అంతేనా.. ఇక డిజిటల్ క్లాసులు, స్మార్ట్ టీవీలు, ఐఐటీ ఫౌండేషన్, జేఈఈ, నీట్ శిక్షణ పేరుతో తల్లిదండ్రులను ఆకర్షించి అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారు.

**- ఇష్టారీతిన అడ్మిషన్లు..**

మానుకోట, హనుమకొండ జిల్లాల్లో యాజమాన్యాల ఫీ'జులుం' మరీ ఎక్కువగా ఉంది. ఫీజుతో పాటు బెల్టు, టై, డైరీ, యూనిఫాం, వర్క్‌బుక్స్‌ను తమ వద్దే కొనుగోలు చేయాలని హకుం జారీ చేస్తున్నాయి. తాము బయట తక్కువ ధరకు కొనుగోలు చేస్తామన్నా యాజమాన్యాలు అందుకు అంగీకరించడం లేదు. తరగతి గదుల పరిమితికి మించి 30 50 శాతం ఎక్కువగా అడ్మీషన్లు ఇస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అలా యాజమాన్యాలు విద్యాలయాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ, విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. చట్టం ప్రకారం ప్రతి స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయాలి. వారితో ఒక సమావేశం నిర్వహించి వారి సమ్మతితో ఫీజులు నిర్ణయించాల్సి ఉన్నది. కానీ, యాజమాన్యాలు ఆ పనిచేయం లేదు. అలాగే నిబంధనల ప్రకారం విద్యాసంస్థల్లో పాఠ్య పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయించకూడదు. కొన్ని యాజమాన్యాలు స్కూళ్లో విక్రయాలు జరిపిస్తే, విద్యార్థి సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందని గుర్తించి, ప్రత్యేకంగా మధ్యవర్తులను నియమించుకుంటున్నాయి. స్కూల్ ప్రాంగణంలో కాకుండా బయట ప్రైవేటు స్థలంలో బుక్స్, యూనిఫాం విక్రయాలు సాగిస్తున్నాయి.

## ధరలు ఇలా..

బయట ఒక డైరీ ధర రూ.50 నుంచి రూ.100 లోపే ఉండగా యాజమాన్యాలు రూ.200కు విక్రయిస్తున్నాయి. యూనిఫాం బయట రూ.వెయ్యిలోపు లభిస్తుండగా యాజమా న్యాలు రూ.2 వేల వరకు వసూలు సచేస్తు న్నాయి. ఐడీ కార్డులు టోకుగా చేయిస్తే రూ.50లోపే ఖర్చవుతుండగా యా జమాన్యాలు రూ.200 వరకు తీసు కుంటున్నాయి. బూట్లు రూ.250 లోపు మార్కెట్‌లో లభిస్తుండగా రూ.500 వరకు విక్రయిస్తున్నాయి. టీషర్ట్ బయట మార్కెట్‌లో రూ.200లోపు దొరుకుతుండగా, యాజమాన్యాలు రూ.500 వరకు వసూలు చేస్తున్నాయి. విద్యాసంస్థలు సాధారణంగా ప్రభుత్వం విడుదల చేసిన పాఠ్యపుస్తకాల ఆధారంగానే విద్యార్థులకు పాఠాలు బో ధించాలి. కానీ, యాజమాన్యాలు వర్క్‌బుక్స్ పేరు తో తల్లిదండ్రుల నుంచి భారీగా డబ్బు వసూలు చేస్తున్నాయి. ఒకటో తరగతికి తక్కువలో తక్కువ రూ.3వేల నుంచి, పదోత రగతికి రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. అలాగే వార్షిక ఫీజులు సైతం ప్రభుత్వ నిబంధనలకు లోబడి వసూలు చేయాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. ప్రభుత్వం సూచించిన ఫీజు కంటే అదనంగా రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అద నంగా వసూలు చేస్తున్నాయి. ఇవి కాక యోగ, కరాటే శిక్షణ ఉంటే.. ఆఫీజులు కూడా చెల్లించాల్సిందే. ఇన్ని ఫీజులు కట్టినా, యాజమాన్యాలు క్వాలిఫైడ్ టీచర్లతో పాఠా లు చెప్పించడం లేదని, అంతంతమాత్రం సామర్థ్యాలు ఉన్న వారితో కానిచ్చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**- ఫీజు వసూళ్లపై 'పిల్'**

ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీపై హనుమకొండ జిల్లాకు చెందిన కీతినీడి అఖిల్ అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించడం లేదని, నిపుణులైన ఉపాధ్యాయులను నియమించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్‌పై రాష్ట్ర విద్యాశాఖ నుంచి స్పందన వచ్చింది. జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని చర్యలు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

# గణేశ్ మృతదేహం కోసం నిరీక్షణ

- రంపచోడవరంలో కుటుంబ సభ్యులు
- ఇప్పటివరకు మృతదేహాన్ని చూపించలేదని ఆవేదన
- మీడియాకు ఫొటోలు విడుదల చేయకపోవడంపై అభ్యంతరం
- పోస్టుమార్టం అయ్యాక అప్పగిస్తామంటున్న పోలీసులు



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడు మిల్లి అటవీ ప్రాంతంలో గురువారం గ్రేహౌండ్ దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, ఆంధ్రా ఒడిశా బ్రాంచి (ఏవోబీ) గాజర్ల గణేశ్ తో పాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. గణేశ్ స్వగ్రామం ఇప్పటి భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల. గణేశ్ ఎన్కౌంటర్ గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు బుధవారం అర్ధరాత్రే రంపచోడవరం చేరుకున్నారు. అక్కడి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట గణేశ్ మృతదేహం స్వాధీనం కోసం నిరీక్షిస్తున్నారు. అక్కడికి వెళ్లిన వారిలో గణేశ్ తమ్ముడు అశోక్, అన్న సమ్మయ్య తదితరులు ఉన్నారు.

**- సమాధానం కరువు..**

రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం రాత్రి నుంచి నిరీక్షిస్తున్నామని, పోలీసులు కనీసం గణేశ్ మృతదేహాన్ని చూసేందుకైనా అనుమతించడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఆలస్యమయ్యే కొద్దీ మృతదేహం చెడిపోయే అవకాశాలు ఉంటాయని, త్వరగా మృతదేహాన్ని అప్పగిస్తే తమ స్వస్థలానికి తీసుకెళ్లి అంతిమ సంస్కారాలు చేసుకుంటామని పోలీసులను కోరుతున్నారు. దవాఖాన వద్ద సమాధానం చెప్పే వారే లేరని వాపోతున్నారు. పోస్టుమార్టం పూర్తయ్యే సరికి గురువారం సాయంత్రమవుతుందని, ఆ తర్వాత గణేశ్ మృతదేహాన్ని అప్పగించే అవకాశం ఉందని తెలుస్తున్నది. మరోవైపు టేకులపట్ల మండలంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు, పౌర హక్కుల నేతలు, ప్రజాస్వామిక సంఘాల సభ్యులు గణేశ్ భౌతికదేహాన్ని కడసారి చూడాలని ఎదురుచూస్తున్నారు.

**- మృతదేహాన్ని చూపించడం లేదు..**

**: గాజర్ల అశోక్, మృతుడు గణేశ్ సోదరుడు**

బుధవారం అర్ధరాత్రి మేం రంపచోడవరం చేరుకున్నాం. పోలీస్ స్టేషన్కు వెళ్లి సీఐ, ఎస్సైని కలిశాం. వారు రాత్రయిందని, ఉదయం పూట మృతదేహాలను చూడొచ్చని చెప్పారని వెల్లడించారు. గురువారం మళ్లీ పోలీసులను కలిశాం. వాళ్లు అప్పుడు.. ఇప్పుడూ అంటున్నారే తప్ప వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఒకసారి మృతదేహాన్ని చూపించాలని మేం కోరుతున్నాం. పోలీసులు ఇప్పటివరకు వరకు ముగ్గురు మృతదేహాల ఫొటోలను మీడియాకు విడుదల చేయలేదు. ఫొటోలు విడుదల చేయకపోవడంపై మాకు అనేక అనుమానాలు ఉన్నాయి. ఎన్కౌంటర్ జరిగింది వాస్తవమే అయినప్పుడు మృతదేహానికి సంబంధించిన ఫొటోలను ఎందుకు విడుదల చేయడం లేదని మేం ప్రశ్నిస్తున్నాం.

# ఎగ్ కార్ట్స్ పంపిణీ



అక్షరదర్బార్, వరంగల్: బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జన్మదినం సందర్భంగా గురువారం ఓ సిటీలోని ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో సుమారు 60 మంది పేద ప్రజలకు నెక్ ఎగ్‌కార్ట్స్‌ను ఆయన సతీమణి రేణుక ప్రదీప్‌రావు పంపిణీ చేశారు. గురువారం ప్రదీప్‌రావు జన్మదినం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీజేపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రదీప్ అన్న యువసేన నాయకులు దేశాయిపేట, పోచమ్మమైదాన్, మండి బజార్, కాశిబుగ్గ, కొత్తవాడ, లేబర్ కాలనీ, ఓసిటి, గిర్మాజీపేట, బట్టల బజార్, కరీమాబాద్, ఖిలా వరంగల్, ఉర్సు, శంభునిపేట, రంగసాయిపేట ప్రాంతాలలో కేక్‌లు కట్ చేసి అన్నదానాలు, ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, మున్సిపల్ సానిటైజేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావు, బీజేపీ స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915

# 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాం

**దుగ్గొండి ఎస్సై రణధీర్ రావు**

అక్షరదర్బార్, దుగ్గొండి : శాంతి భద్రత పరిరక్షణకు ప్రజాసేవలో పోలీస్ నిత్యం 24 గంటలు అందుబాటులో ఉండి చట్టానికి లోబడి సేవలందిస్తామని దుగ్గొండి ఎస్సై రణధీర్ రావుల తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ చట్టానికి లోబడి నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజల కోసమే, ప్రజల్లో భాగమై పోలీస్ పనిచేస్తుందని అన్నారు. అత్యవసర సమయంలో మాత్రమే పోలీస్ సేవల కోసం ఉపయోగించాల్సిన 100 డయల్ పలువురు తమ ఇష్టారీతిలో వాడుకుంటూ పోలీసులను ఇబ్బంది పెడుతున్నారని, ఎమర్జెన్సీ సేవలకు మాత్రమే 100 డయల్ చేసి పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిషేధిత గుట్కాలను సప్లయ్ చేసే వారిపై, క్రయవిక్రయాలు జరిపే వ్యాపారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# 21న స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ఈనెల 21న రోజున శాయంపేట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడునని మండల విద్యాశాఖ అధికారి జీ. బిక్షపతి ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు జనన ధ్రువీకరణ 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించి మూడవ తరగతి పూర్తి చేసి నాలుగవ తరగతి చదువుతున్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనుటకు అర్హులని తెలియజేశారు. పూర్తి వివరాలకు కోసం .9848506098, 9912796596 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.





# ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన విత్తన, ఎరువుల, పురుగు మందుల విక్రయదారుల దుకాణాల్లో గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సునావత్ వీర నాయక్ తనిఖీ చేశారు . తానిఖీలో భాగంగా పత్తి విత్తనాల లభ్యత & నిల్వలు, ఎరువుల లభ్యత, నిల్వలు లైసెన్స్ వివరాలు, కొనుగోలు రశీదులు, అమ్మకపు బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్, ధరల పట్టికలు మొదలగునవి సమగ్రంగా పరిశీలించారు. విత్తన, ఎరువుల మరియు పురుగు మందుల డీలర్లు సూచించబడిన చట్టలకు లోబడి విక్రయాలు జరపాలి అని లేని ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు . కార్యక్రమంలో రమేష్ ఏడిప భూపాలపల్లి మొగుళ్లపల్లి వ్యవసాయ అధికారి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన రాణాప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్ ,దుగ్గొండి మండలంనీ బిక్కజ్ పల్లి గ్రామానికి చెందిన మండల హరీష్- పూజిత దంపతుల కుమర్తె *నిహాన్షిక మొదటి పుట్టిన రోజు వేడుకలలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్ గారు,ముకిడే ప్రభాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి ఖాతారబాజి చిరంజీవి ,కొండపాక మధు ,మండల ఉపాధ్యక్షులు పొగాకు విఘ్నేష్,కడివండి లింగాచారి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బానోత్ రమేష్, బత్తుల నాగరాజు, బుట్టి రాజు, మెర్గు రాజు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోళ్లతో రైతులకు మేలు

- **అదే విధానం కొనసాగించాలి**
- **నీతి ఆయోగ్ సమావేశంలో రవీందర్‌రెడ్డి**




అక్షరదర్బార్, వరంగల్ : రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు అవసరమైన సదుపాయాలు కలిగిన రెగ్యులేటెడ్ మార్కెట్లలో పత్తి నాణ్యత, బహిరంగ మార్కెట్‌లో నెలకొన్న ధరలను నిర్ధారించడానికి ఎలాంటి ప్రత్యేక వ్యవస్థలు లేవని, ప్రస్తుతం రాష్ట్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు జరుపుతున్న విధానమే రైతులకు మేలు చేకూర్చే విధంగా ఉన్నందున అదే విధానాన్ని భవిష్యత్తులో కొనసాగించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. పత్తి కొనుగోళ్లలో బహిరంగ మార్కెట్ ధర, కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కంటే తక్కువ ధరలు పలికిన సందర్భాలలో అట్టి వ్యత్యాసపు ధర మొత్తాన్ని రైతులకు నేరుగా చెల్లించుటకు కేంద్ర ప్రభుత్వం ప్రైస్ డెఫిసిట్ పేమెంట్ స్కీం(పీడీపీఎస్)ను వచ్చే ఏడాది నుంచి అమలు చేయనుంది. ఈనేపథ్యంలో ఈస్కీంలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులు, సవాళ్లపై చర్చించుటకు నీతి ఆయోగ్ కమిటీ గురువారం న్యూఢిల్లీలోని ఆయోగ్ భవన్‌లో నీతి ఆయోగ్ చైర్మన్ ప్రా రమేష్‌చంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, మనీష్ మాల్పాని, నీతి ఆయోగ్ సభ్యులు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.



# పరకాలలో 'వికసిత్ భారత్'

- **హాజరైన మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు**

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ కార్యక్రమం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్ర రావు, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి, డా.సిరంగి సంతోష్ కుమార్, గుజ్జా సత్యనారాయణ రావు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు మాట్లాడుతూ 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. సైనికుల రక్షణలో భారత దేశం సుభిక్షంగా ఉందని నరేంద్ర మోడీ కంటికి రెప్పల భారతదేశ ఐకమత్యాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జయంత్ లాల్, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కూతురు రాజు, రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య ,బెజ్జంకి పూర్ణ చారి, ఎర్ర రామన్న, మేకల రాజా వీరు, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, మార్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకులాల సమస్యలు పరిష్కరించండి

**ఆర్సిఓకు వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ**

అక్షర దర్బార్, పరకాల : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎం జె పి గురుకులాల ఆర్ సి ఓకు గురువారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కళ్యాణ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి బీసీ హాస్టల్స్, కాలేజీ సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అద్దె భవనంలో ఉన్న హాస్టల్ కు సొంతభవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915